# GSWS - Consistent Rhythms In Volunteer

# User Manual

Prepared as a part of Consistent Rhythms Application Development,

An initiative of Government of Andhra Pradesh

# Sustainable Development Goals

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను మరియు ప్రభుత్వ సర్వీసులను ప్రజలకు అందిస్తూ 17 విభాగాలలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు (Sustainable Development Goals - SDG) ను 2030 సంవత్సరం లోపు సాధించే దిశగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు తేదీ అక్టోబర్ 31 2022న "First Plan Of Action" లో భాగంగా వివిధ లైన్ మరియు మోడల్ డిపార్ట్మెంట్ వారు కింద తెలిపిన 8 ప్రాముఖ్యత విభాగాలకు సంబంధించి Standard Operating Procedure (SOP) ను తయారుచేసుకొని చివరగా SDG సూచికలో మొదటి స్థానం సాధించే విధంగా పనిచేయవలెనని తెలియజేశారు.

💥 8 ప్రాముఖ్యత కలిగిన విభాగములు

1. రక్తహీనత ఉన్న 10-19 సంవత్సరాల వయస్సు గల కౌమారదశలో ఉన్న స్త్రీల శాతం.

2. రక్తహీనత ఉన్న 15-49 సంవత్సరాల వయస్సు గల గర్భిణీ స్త్రీల శాతం.

3. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న కుంగిపోయిన పిల్లల శాతం

4. తక్కువ బరువు ఉన్న 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల శాతం

5. ప్రాథమిక విద్యలో (క్లాస్ 1 నుంచి 8 వరకు) చదువుకుంటున్న వారి సంఖ్య Adjusted Net Enrollment Ratio

6. ఉన్నత విద్య లో (క్లాస్ 11 నుంచి 12 వరకు )చదువుకుంటున్న వారి సంఖ్య Gross Enrollment Ratio(GER)

7. మౌలిక సదుపాయాలలో ప్రాథమిక సదుపాయాలను కలిగి ఉన్న పాఠశాలల శాతం

8. పనిచేస్తున్న బాలికల టాయిలెట్ ఉన్న పాఠశాలల శాతం.

పైన తెలిపిన 8 విభాగములలో 1-6 వరకు విషయాలపై ప్రతి ఇంటికి సర్వే చేయడానికి వాలంటీర్లకు ఆప్షన్ ఇవ్వడం జరుగుతుంది.

పైన తెలిపిన 8 విషయాలపై ప్రతి ఇంటికి సర్వే లక్ష్యాలను సాధించేవరకు ఈ సర్వే ఒకసారి కాకుండా రెగ్యులర్ ప్రాసెస్ లో ఉంటుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం వారు గ్రామ వార్డు సచివాలయ శాఖకు వాలంటీర్ల హౌస్ హోల్డ్ సర్వే ప్రశ్నలను తయారుచేసి ఇంటింటికి సర్వే చేయవలసిందిగా తెలియజేసియున్నారు.

💥 గ్రామ వార్డు వాలంటీర్లు ప్రతి ఇంటికి SDG పై సర్వే కింది విధముగా చేయు వలెను

👇

A) Volunteer Cluster Mapping App : ముందుగా హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో లేనటువంటి వ్యక్తులను హౌస్ హోల్ మ్యాపింగ్ లో యాడింగ్ చేసే అవకాశం ఇవ్వటం జరుగుతుంది. కొత్తగా యాడింగ్ మరియు ముందుగా యాడింగ్ అవ్వని వారికి యాడింగ్ చేసే అవకాశం ఉంటుంది. ఏదైనా టెక్నికల్ సమస్య వలన యాడ్ అవ్వకపోతే ఈ సర్వే రెగ్యులర్ ప్రాసెస్ లో ఉండటం వలన మొదటిసారి కాకపోయినా రెండవ సారి యాడింగ్ చేసి అవకాశం ఇవ్వటం జరుగుతుంది.

B) DA/WEDPS GSWS Login to Transfer Married Women : వివాహం జరిగిన మహిళను వారి కన్నవారి ఇంటి నుంచి వివాహం జరిగిన వారి ఇంటికి హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో ట్రాన్స్ఫర్ చేయుటకు DA/WEDPS వారి లాగిన్ లో ఆప్షన్ ఇవ్వడం జరిగింది. దీనికిగాను వివాహ ధ్రువీకరణ పత్రము (Marriage Certificate) మరియు భార్య మరియు భర్తల బయోమెట్రిక్ / OTP eKYC పూర్తి చేయవలసి ఉంటుంది. అప్లికేషన్ చేసిన తర్వాత సంబంధిత MPDO/MC వారు ఆమోదం చేయవలసి ఉంటుంది. ఆమోదం చేసిన తర్వాత వివాహం జరిగిన మహిళ వారి భర్త వారి ఇంటికి ట్రాన్స్ఫర్ అవుతుంది.

C) Panchayat Secretary / Ward Administrative Secretary login in GSWS Portal to Add 0-5 Age Group Children : 0-5 సంవత్సరాల మధ్య వయసు కలిగిన పిల్లలను హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో యాడింగ్ చేయుటకు పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అడ్మిన్ సెక్రటరీ వారి లాగిన్ లో అవకాశం ఉంది. దానికిగాను లబ్ధిదారులు శిశు లేదా బాల ఆధార్ సమర్పించవలెను.

D) Volunteer SDG HH Survey (Consistent Rhythm Application) (Step2) :

ఈ సెక్షన్ ను మొత్తం నాలుగు విభజించడం జరుగుతుంది

1. 0-5 వయసు గ్రూప్

2. 6-17 వయసు గ్రూప్

3. 18-23 వయసు గ్రూప్

4. 15-49 వయసు గల ప్రెగ్నెంట్ మహిళలు గ్రూప్.

పైన తెలిపిన 👆 నాలుగు వయసు గ్రూపుల ప్రకారము హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో ఉన్నటువంటి అభ్యర్థుల వివరాలు అనేవి వారి యొక్క ఆధార్ కార్డులో ఉన్నటువంటి వయస్సు మరియు లింగము ప్రకారము సర్వే ప్రశ్నలు అనేవి చూపించడం జరుగుతుంది.

■ సర్వే అనేది Consistent Rhythm మొబైల్ అప్లికేషన్ లో ఇవ్వటం జరుగుతుంది. 👇 ఇంకా అప్డేట్ కాలేదు.

[https://play.google.com/store/apps/details?id=com.cr_app.vsws_cr_android_app]

☛ హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో లేనటువంటి వారిని హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో ఆడింగ్ చేయుటకు 2022 నవంబర్ నెల, 9 నుండి 11వ తారీకు వరకు Volunteer Cluster Mapping App లో ఆప్షన్ ఇవ్వటం జరుగుతుంది.

☛ సచివాలయ ఉద్యోగులు అయినటువంటి ANM, MSK, WEA, WWDS, DA, WEDPS వారికి SDG సర్వే ప్రశ్నలపై తేదీ 11 నవంబర్ 2022 న ఎడ్యుకేషన్ హెల్త్ మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది.

☛ పైన తెలిపిన ✌ సచివాలయ ఉద్యోగులు సంబంధిత FOA ( field operation agency) వారి ద్వారా గ్రామ వార్డు వాలంటీర్లకు తేదీ 12 నవంబర్ నుండి 14 నవంబర్ 2022 మధ్య ట్రైనింగు ఇవ్వవలసి ఉంటుంది. #SDG

Pregnant woman survey(15-49 years)

ప్రెగ్నెంట్ మహిళల యొక్క స్వస్థతను తెలుసుకోవడం ఈ సర్వేకు ప్రధాన ఉద్దేశం.

Enrollment Survey (6-17 years)

ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యం పిల్లలు స్కూల్ లేదా కాలేజ్ నందు ఎన్రోల్ అయ్యారా లేదా తెలుసుకోవడం

Underweight and Stunted children survey(0-5 Years)

ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఎంత మంది పిల్లలు వయసుకి తగ్గ బరువును కలిగి యున్నారు/కలిగిలేరు,మరియు ఎంత మంది పిల్లలు టీకాలను వేసుకున్నారు/వేసుకోలేదు తెలుసుకోవడం

Adolescent Girl(10-19 Years)

కౌమారదశలో ఉన్న బాలికల ఆరోగ్యాన్ని తెలుసుకోవడానికి ఈ సర్వే యొక్క ప్రధాన కారణం.